**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18.01.2019.**

## <u>పెట్టుబడులపై పోలీస్ సిబ్బందికి మరియు అధికారులకు అవగాహన</u>

మారుతున్న సామాజిక అంశాలు, వ్యవస్థీకృత పరిణామాల నేపథ్యంలో నగదు భద్రతకు సంబందించిన వివిధ పొదుపు పథకాలు, పెట్టుబడులు నగదు లావాదేవీలు తదితర అంశాలపై ది.18.01.2019న విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు లా & ఆర్డర్ డి.సి.పి శ్రీ గజరావు భూపాల్ గారి ఆద్వర్యంలో అవగాహనా సమావేశం నిర్వహించడం జరిగింది.

విజయవాడ పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు నిర్వహించిన ఈ సమావేశంలో సెక్యూరిటీ అండ్ ఎక్సేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకు చెందిన స్థానిక అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ టి.శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని పోలీస్ సిబ్బందికి వారు జీతం ద్వారా వచ్చిన సంపాదన కర్చులు పోగా మిగిలిన సంపాధనను ఏవిదంగా సేవింగ్ చేయాలని మరియు మ్యూచివల్ ఫండ్స్, పెట్టుబడులు, లాభాలు, లాంగ్‌టర్మ్ మ్యూచివల్ ఫండ్స్ వలన కలిగే లాభాలు, తక్కువ కాలం మ్యూచివల్ ఫండ్స్ పెట్టుబడులు వలన కలిగే నస్టాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ టి.శ్రీనివాస్ గారిని మెమెంటోను ఇచ్చి సత్కరించడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిజిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపిలు, శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, హెడ్‌క్వార్టర్ ఏ.సి.పి శ్రీ బి.చంద్రశేఖర్ మరియు పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---xx---